# జ్యోతి హెర్బల్ బ్యూటీ పార్లర్ ప్రారంభం

## -వ్యాపార పురోభివృద్ధి సాధించాలని ఆకాంక్ష

### -మాజీ వార్డ్ మెంబర్ వాడపల్లి జకరయ్య





చుంచుపల్లి , ఎన్ 45 న్యూస్ ,మండల పరిధిలోని విద్యానగర్ కాలనీ ప్రధాన రహదారి వెంబడి  నూతనంగా జ్యోతి హెర్బల్ బ్యూటీ పార్లర్ ను వారి కుటుంబ సభ్యులు ,పెద్ద బజారు వ్యాపారస్తుల సమక్షంలో మాజీ వార్డ్ మెంబర్ వాడపల్లి జకరయ్య చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టమర్ల మన్ననలు పొంది అనతి కాలంలోనే  వ్యాపార పురోభివృద్ధి సాధించాలని ఆయన ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో బ్యూటీ పార్లర్ ఓనర్ జ్యోతి వారి  కుటుంబ సభ్యులు ,   విద్యానగర్ కాలనీ గ్రామ పెద్దలు , స్థానిక మహిళలు , యూత్ సభ్యులు  అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# రోబోటిక్ ఏ ఐ వర్క్ షాప్ లో పాల్గొన్న గాయత్రి విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రదానం




పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,పెర్క.నీరజ్(ఎన్ 45 న్యూస్):గత 5 రోజులుగా పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో నిర్వహిస్తున్న రోబోటిక్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి బాట్ లైవ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వర్క్ షాప్ లో ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చూపిన విద్యార్థినీ విద్యార్థులకు గురువారం రోజున గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ చేతుల మీదుగా బాట్ లైవ్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ సంతోష్ కుమార్ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలలో నిర్వహించిన వర్క్ షాప్ కి అద్భుతంగా స్పందించి వర్క్ షాప్ ని విజయవంతం చేసిన విద్యార్థినీ విద్యార్థులను అభినందిస్తూ, ఏ ఐ సాఫ్ట్ వేర్ పట్ల అవగాహన కల్పించడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య






ఇల్లందు అర్బన్ ఎన్ 45న్యూస్ దొడ్డ రాజు- - ఇల్లందు పట్టణంలోని గోవింద్ సెంటర్ సెంటర్ లో కొందరు వికలాంగులు వేసవికాలంలో వాహనదారులు పాదాచారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం ను ఏర్పాటు చేశారు .ఈ మేరకు గురువారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని వికలాంగులను కొనియాడారు .ఈ కార్యక్రమము పీఎస్ఆర్ యువసే న నాయకులు ఆవునూరు గణేష్ ఖమ్మం జిల్లా నాయకులు ఇల్లందు పట్టణ కాంగ్రెస్ నాయకులు శంకర్ యూసఫ్ చల్ల సముద్రం మాజీ సర్పంచ్ తాటి బిక్షం తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు .ఇల్లందు అర్బన్ ఎన్ 45న్యూస్ దొడ్డ రాజు-

# ఈత కొలనును ప్రారంభించిన జి.యం

ఇల్లందు ఎన్ 45 న్యూస్ - సింగరేణి ఇల్లందు ఏరియా లో గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఈత కొలను ఏరియా జి.యం వి.కృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యము అని, ఆరోగ్యంగా ఉండడానికి మానసిక ఉల్లాసానికి ఈత అనేది చాలా చక్కటి క్రీడ అని, చాలా మంది ఉద్యోగులు సరైన శారీరక శ్రమ లేనందున అనారోగ్య పాలవుతున్నారు. స్థానిక 24 ఏరియాలో ఉన్న ఆఫీసర్స్ క్లబ్







లోని స్విమ్మింగ్ పూల్ ను ఉపయోగించుకొనుటకు ఉత్సాహవంతులైన ఉద్యోగులకు మరియు వారి పిల్లలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొవలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజియం(పర్సనల్)జి.వి.మోహన్ రావు, డీ.జి. యం (సివిల్) రవి కుమార్, యం.వి.టి సి మేనేజర్ మహేష్, సి. యం. ఓ. ఏ నుంచి బి. నాగేశ్వరావు, గుర్తింపు సంఘం నుంచి నజీర్ అహ్మద్ ప్రతినిత్యం సంఘం నుంచి జే వెంకటేశ్వర్లు శిక్షకుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొనారు.